క్లుప్తంగా

బీఎంఎస్‌ను ఆశీర్వదించండి



మాట్లాడుతున్న యాదగిరి సత్తయ్య

గోదావరిఖని: వచ్చేనెల 28న జరిగే గుర్తింపు సంఘం ఎన్నికల్లో బీఎంఎస్‌ను ఆశీర్వదించి గెలిపించాలని ఆ యూనియన్ అధ్యక్షుడు యాదగిరి సత్తయ్య కోరారు. శుక్రవారం జీడీకే-11గనిలో కార్మికులను కలిసి సమస్యలు తెలుసుకున్నారు. సింగరేణిలో 7వ దఫా జరుగుతున్న గుర్తింపు సంఘం ఎన్నికల్లో కొన్ని సంఘాలు ఎన్నికలు వద్దని రాజకీయం చేస్తున్నాయని ఆరోపించారు. ప్రభుత్వం, యాజమాన్యానికి లొంగిన కార్మిక సంఘాలకు ఓటుద్వారా బుద్ధి చెప్పాలన్నారు. నాయకులు సారంగపాణి, మాదాసు రవీందర్, ఆకుల హరిణ్, సాయవేణి సతీశ్, పోతరాజు భాస్కర్, దొంతుల కుమార్, శ్యాంసుందర్ పాల్గొన్నారు.

కాంట్రాక్టు కార్మికులకు అన్యాయం చేయొద్దు

పాలకుర్తి: కేశోరాం కంపెనీ యాజమాన్యం కాంట్రాక్టు కార్మికులకు అన్యాయం చేసేలా వ్యవహరిస్తోందని, వారికి నష్టం చేస్తే ఊరుకునే ప్రసక్తే లేదని కేశోరాం కాంట్రాక్టు కార్మిక సంఘం అధ్యక్షుడు సూర సమ్మయ్య అన్నారు. లోడింగ్ కార్మికులు తమ డిమాండ్ల సాధన కోసం శుక్రవారం మధ్యాహ్నం విధులు బహిష్కరించి, నిరసన తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. 30, 40 ఏళ్లుగా కంపెనీలో పని చేస్తున్నవారు ఇంకా కాంట్రాక్టు కార్మికులుగానే ఉన్నారని, వారికి పదోన్నతి కల్పించడంలో యాజమాన్యం నిర్లక్ష్యం చేస్తోందని ఆరోపించారు. సంఘం ప్రధాన కార్యదర్శి కాల్వ అంజయ్యయాదవ్, దాడి పోశమల్లు యాదవ్, తలారీ శంకర్, చిలగాని రాజేశం, శ్రీనివాస్, రెడపాక మల్లేశ్ తదితరులు పాల్గొన్నారు.

బతుకమ్మ ఆడుతూ నిరసన

ముత్తారం: ముత్తారం ఎంఆర్‌సీ కార్యాలయం వద్ద శుక్రవారం మధ్యాహ్న భోజన నిర్వాహకులు బతుకమ్మ ఆడుతూ నిరసన తెలిపారు. 10రోజుల నుంచి తమ సమస్యలు పరిష్కరించాలని సమ్మె చేస్తున్నప్పటికీ ప్రభుత్వం పట్టించుకోవడం లేదని వారు ఆందోళన వ్యక్తం చేశారు. మధ్యాహ్న భోజన నిర్వాహకులు నూనేటి రాధమ్మ, వీరగోని భాగ్య, రాజేశ్వరి, తోడేటి లావణ్య, జంగం లక్ష్మి, సుజాత, పద్మ పాల్గొన్నారు.

రేణుకా ఎల్లమ్మ ఆలయానికి విరాళం



విరాళం అందజేస్తున్న గట్టు రమేశ్

ముత్తారం: మండలంలోని అడవిశ్రీరాంపూర్‌లో నిర్మించనున్న రేణుకా ఎల్లమ్మ ఆలయానికి సింగిల్‌విండో మాజీ వైస్ చైర్మన్ గట్టు రమేశ్ రూ.20వేల విరాళం అందజేశారు.

రాష్ట్రస్థాయి అథ్లెటిక్స్ పోటీలకు ఎంపిక

జ్యోతినగర్: ఎన్టీపీసీ రామగుండం పర్మినెంట్ టౌన్‌షిప్‌లోని సెయింట్ క్లేర్ విద్యార్థిని కె.పార్వతి రాష్ట్రస్థాయి జూనియర్ అథ్లెటిక్స్ పోటీలకు ఎంపికైంది. బాలిక అండర్-14 షాట్‌పుట్‌లో రాష్ట్రస్థాయికి ఎంపికైనట్లు అథ్లెటిక్స్ అసోసియేషన్ జిల్లా కార్యదర్శి గట్టయ్య తెలిపారు. ఈనెల 30నుంచి అక్టోబర్ 1వ తేదీవరకు కరీంనగర్‌లో నిర్వహించనున్న రాష్ట్రస్థాయి పోటీల్లో పార్వతి పాల్గొననుందని ఆయన పేర్కొన్నారు. శుక్రవారం పాఠశాలలో హెచ్ఎం డొమినిక్, వ్యాయామ ఉపాధ్యాయులు సుదేశ్, శ్యాం బాలికను అభినందించారు.

జిల్లాస్థాయి ఎస్‌జీఎఫ్ పోటీలకు ఎంపిక



క్రీడాకారులతో ఎస్‌జీఎఫ్ కార్యదర్శి శ్రీనివాస్

జ్యోతినగర్: స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ జిల్లాస్థాయి ఖోఖో ఎంపిక పోటీలను శుక్రవారం ఎన్టీపీసీ రామగుండం టెంపరరీ టౌన్‌షిప్‌లోని ప్రభుత్వ జిల్లా ప్రజాపరిషత్ మైదానంలో ఎస్‌జీఎఫ్ జిల్లా కార్యదర్శి కొమురోజు శ్రీనివాస్ ఆధ్వర్యంలో శుక్రవారం నిర్వహించారు. కార్పొరేటర్ కొలిపాక సుజాత పోటీలు ప్రారంభించారు. ఖోఖో బాలుర విభాగంలో జాయింట్ విన్నర్స్‌గా మంథని, పెద్దపల్లి జోన్, బాలికల విభాగంలో ప్రథమ స్థానంలో సుల్తానాబాద్, ద్వితీయ స్థానంలో పెద్దపల్లి జోన్లు నిలిచాయి. జిల్లాలోని మంథని, పెద్దపల్లి, సుల్తానాబాద్, రామగుండం జోన్లకు చెందిన క్రీడాకారులు పాల్గొన్నారు. డీవైఎస్‌వో సురేశ్, పేటా కార్యదర్శి సురేందర్, జోన్ కార్యదర్శులు లక్ష్మణ్, సంధ్యారాణి, మాధవి, విజయ్‌కుమార్ పాల్గొన్నారు.

బీఆర్ఎస్‌తోనే రాష్ట్రం అభివృద్ధి

- పెద్దపల్లి ఎమ్మెల్యే దాసరి మనోహర్‌రెడ్డి



ప్రచారం చేస్తున్న ఎమ్మెల్యే దాసరి మనోహర్‌రెడ్డి

ఓదెల: బీఆర్ఎస్ సంక్షేమ పథకాలతో రాష్ట్రం అభివృద్ధి చెందిందని ఎమ్మెల్యే దాసరి మనోహర్‌రెడ్డి అన్నారు. మండలంలోని గుండ్లపల్లె, కనికాడిపల్లె, మడక గ్రామాల్లో శుక్రవారం ఎమ్మెల్యే ఎన్నికల ప్రచారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయా గ్రామాల్లో ఎమ్మెల్యే మాట్లాడుతూ బీఆర్ఎస్ సీఎం అభ్యర్థిగా మూడోసారి సీఎం కేసీఆర్ ఒకే ఒక్కడు అని.. కానీ కాంగ్రెస్‌లో 15మంది సీఎం అభ్యర్థులు ఉన్నారని ఎద్దేశా చేశారు. కాంగ్రెస్ హయాంలో పేదలకు, రైతులకు ఒరిగిందేమీ లేదని విమర్శించారు. గుండ్లపల్లె, మడక గ్రామాల్లో రూ.కోట్ల నిధులతో అభివృద్ధి పనులు జరిగాయని పేర్కొన్నారు. సర్పంచులు పులుగు తిరుపతిరెడ్డి, మ్యాడగోని భాగ్యమ్మ, పెద్దపల్లి మార్కెట్ వైస్ చైర్మన్ ఐరెడ్డి వెంకటరెడ్డి, పొత్కపల్లి సింగిల్‌విండో చైర్మన్ ఆళ్ల శ్రీనివాస్‌రెడ్డి, రైతుసమన్వయ సమితి చైర్మన్ కావటి రాజు, మాజీ ఉపసర్పంచు నంద క్రాంతికుమార్, మాజీ సర్పంచ్ ఆకుల మహేందర్, నాయకులు కొట్టె మహేందర్, డాక్టర్ సతీశ్, ఎంపీటీసీ ఆరెల్లి మొండయ్యగౌడ్ పాల్గొన్నారు.

పంచాయతీ భవనం ప్రారంభం

మండలంలోని నాంసానిపల్లె గ్రామపంచాయతీ పక్కా భవనానికి ఎమ్మెల్యే మనోహర్‌రెడ్డి శుక్రవారం ప్రారంభించారు. ఎంపీపీ కునారపు రేణుకదేవి, మాజీ వైస్ ఎంపీపీ పోతుగంటి రాజు, ఎంపీడీవో జి.సత్తయ్య, సర్పంచ్ పోతుగంటి రమ, కార్యదర్శి వెంకటేశ్ పాల్గొన్నారు.

పెద్దపల్లిలో రూ.86.77కోట్లతో అభివృద్ధి పనులు

పెద్దపల్లిరూరల్: పెద్దపల్లిలో రూ.86.77 కోట్లతో చేపట్టిన అభివృద్ధి పనులకు మంత్రి కేటీఆర్ అక్టోబర్ 1న శంకుస్థాపన, ప్రారంభోత్సవాలు చేయనున్నారని ఎమ్మెల్యే మనోహర్‌రెడ్డి తెలిపారు. శుక్రవారం ఆయన పెద్దపల్లిలో విలేకరుల సమావేశంలో మాట్లాడారు. పెద్దపల్లి ప్రభుత్వ జూనియర్ కాలేజీ మైదానంలో ఆదివారం జరిగే బహిరంగ సభకు అందరూ హాజరు కావాలని కోరారు. మున్సిపల్ కమిషనర్ వెంకటేశ్‌తో పాటు నాయకులు నరసింహారెడ్డి, ఉప్పు రాజ్‌కుమార్, కనికిరెడ్డి సతీశ్, ఖదీర్‌ఖాన్ పాల్గొన్నారు.

వాకింగ్‌తో గుండెకు ఎంతో మేలు



అవగాహన కల్పిస్తున్న డాక్టర్ సుమన్

గోదావరిఖని: వాకింగ్ గుండెకు ఎంతో మేలు చేస్తుందని డాక్టర్ ఎస్.సుమన్ అన్నారు. శుక్రవారం ప్రపంచ హృదయ దినోత్సవం సందర్భంగా ఓపెన్‌కాస్ట్-5లో ఏరియా జనరల్ మేనేజర్ చింతల శ్రీనివాస్ ఆదేశాల మేరకు డిప్యూటీ సీఎంవో డాక్టర్ కిరణ్‌రాజ్ ఆధ్వర్యంలో గుండెపోటు నివారణపై సింగరేణి కార్మికులకు అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో గని మేనేజర్ అనిల్ గబాలే, సేఫ్టీ ఆఫీసర్ పి.శ్రీనివాస్, కార్మిక సంఘాల నాయకులు పాల్గొన్నారు.

ఆరోగ్యంపై అవగాహన కలిగి ఉండాలి

కోల్‌సిటీ: గుండె వ్యాధులు సోకకుండా ప్రతి ఒక్కరూ ఆరోగ్యంపై అవగాహన కలిగి ఉండాలని రామగుండం లయన్స్ క్లబ్, మగువ లయన్స్ క్లబ్ ప్రతినిధులు కోరారు. శుక్రవారం ప్రపంచ గుండె దినోత్సవాన్ని పురస్కరించుకొని గోదావరిఖని పీజీ కాలేజీ గ్రౌండ్‌లో వాకర్స్‌కు మగువ క్లబ్ అధ్యక్షురాలు డాక్టర్ లక్ష్మీవాణి అవగాహన కల్పించారు. వాకర్స్‌కు ఉచితంగా బీపీ, షుగర్ పరీక్షలు చేశారు. రాగిజావ పంపిణీ చేశారు. మార్కండేయకాలనీలో రామగుండం లయన్స్ క్లబ్ అధ్యక్షురాలు తానిపర్తి విజయలక్ష్మి గుండె వ్యాధులు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అవగాహన కల్పించారు. బంక కళావతి, మనీషా, ఉమారాణి, జి.సునీత, శశికళ, జ్యోతి, రఫీ, సంపత్, డాక్టర్ సురేంద్ర నెహ్రూ పాల్గొన్నారు.

భారీ గణేశుడికి కలెక్టర్ పూజలు



పెద్దపల్లి పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కాలేజీ మైదానంలో 47అడుగుల భారీ గణనాథుడిని శుక్రవారం కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్, అడిషనల్ కలెక్టర్ అరుణశ్రీ, ఆర్డీవో మధుమోహన్ దర్శించుకున్నారు. ఛత్రపతి యువసేన అధ్యక్షుడు శివంగారి సతీశ్ తదితరులు వెంట ఉండి ప్రత్యేక పూజలు జరిపించారు. ఈ గణనాథుడిని శనివారం కాలేజీ ఆవరణంలోనే నిమజ్జనం చేయనున్నట్లు వారు తెలిపారు. – సాక్షి ఫొటోగ్రాఫర్

‘ఆర్‌అండ్‌ఆర్’లో పిచ్చిమొక్కలను తొలగించాలి



జీఎంకు వినతిపత్రం ఇస్తున్న సర్పంచ్ ప్రతిమ

రామగిరి: రత్నాపూర్ గ్రామ పంచాయతీ పరిధిలోని ఆర్‌అండ్‌ఆర్ సైట్‌లో తుమ్మలు తొలగించాలని సర్పంచ్ పల్లె ప్రతిమ కోరారు. ఈ మేరకు శుక్రవారం ఆర్జీ-3 జీఎం సుధాకర్‌రావును కలిసి, వినతి పత్రం అందజేశారు. ఓసీపీ-2 విస్తరణలో భాగంగా సుమారు వెయ్యి మందికి ఇంటి స్థలం కేటాయించారని అన్నారు. సదరు భూమిలో తుమ్మలు, పిచ్చి మొక్కలు పెరిగి, దోమలకు ఆవాసంగా మారిందని పేర్కొన్నారు. వాటిని వెంటనే తొలగించాలని విన్నవించారు. స్పందించిన జీఎం ఆర్‌అండ్‌ఆర్ సైట్‌లో ఉన్న సమస్యలను త్వరలోనే పరిష్కరిస్తామని హామీ ఇచ్చినట్లు సర్పంచ్ తెలిపారు.

అన్నదాతకు ఎంతకష్టం



కొలనూర్‌లో నేలవాలిన వరిపైరు

ఓదెల: గురువారం రాత్రి, శుక్రవారం మధ్యాహ్నం కురిసిన భారీవర్షానికి వరి పైరు నేలవాలింది. ప్రధానంగా కొలనూర్, ఉప్పరపల్లె, హరిపురం, గోపరపల్లె గ్రామాల్లో వందలాది ఎకరాల్లో పంట దెబ్బతిన్నది. చేతికి వచ్చే సమయంలో అకస్మాత్తుగా కురిసిన భారీవర్షంతో తమకు నష్టం వచ్చిందని అన్నదాతలు ఆవేదన చెందుతున్నారు.

జీడీకే ఒకటో గని ఆకస్మిక తనిఖీ



గనిలోకి వెళ్తున్న జీఎం చింతల శ్రీనివాస్

గోదావరిఖని: సింగరేణి సంస్థ రామగుండం-1 పరిధిలోని జీడీకే-1వ గనిని జీఎం చింతల శ్రీనివాస్ శుక్రవారం రాత్రి ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా భూగర్భ గనిలోకి వెళ్లి 4/22 ప్యానెల్‌ను సందర్శించారు. గనిలో చేపడుతున్న బొగ్గు ఉత్పత్తి పనులను పరిశీలించి రక్షణ చర్యలను తనిఖీ చేశారు. అధికారులు సైదులు, ఓదెలు, రమేశ్‌బాబు, అభిలాష్, శివకుమార్ ఉన్నారు.

తుర్కలమద్దికుంటలో మేరా మిట్టీ మేరా దేశ్

పెద్దపల్లిరూరల్: పట్టణంలో శుక్రవారం ఆజాదీకా అమృత్ మహోత్సవంలో భాగంగా తపాలాశాఖ పెద్దపల్లి శివారు చందపల్లితో పాటు మండలంలోని తుర్కలమద్దికుంటలో మేరా మిట్టీ మేరా దేశ్ అనే కార్యక్రమాన్ని స్థానిక ప్రజాప్రతినిధుల సహకారంతో నిర్వహించారు. పెద్దపల్లి డివిజన్ పోస్టల్ సూపరింటెండెంట్ ప్రభాకర్, అధికారులు సునీల్, ఇన్‌స్పెక్టర్లు మోహన్, నరేశ్ పాల్గొన్నారు.

బహుళ సేవా కేంద్రంగా సహకార సంఘం

మంథని: బహుళ సేవలు అందించే కేంద్రంగా సహకార సంఘాన్ని తీర్చిదిద్దుతామని మంథని సింగిల్‌విండో చైర్మన్ కొత్త శ్రీనివాస్ అన్నారు. శుక్రవారం మంథని సంఘ కార్యాలయంలో సర్వసభ్య సమావేశం నిర్వహించారు. చైర్మన్ మాట్లాడుతూ రైతులకు స్వల్పకాలిక, దీర్ఘకాలిక రుణాలు అందిస్తున్నామని పేర్కొన్నారు.

సీఐటీయూను బలోపేతం చేయాలి

యైటింక్లయిన్‌కాలనీ: సీఐటీయూను బలోపేతం చేయాలని సింగరేణి కాలరీస్ ఎంప్లాయీస్ యూనియన్(సీఐటీయూ) రాష్ట్ర అధ్యక్షుడు తుమ్మల రాజారెడ్డి కోరారు. శుక్రవారం యైటింక్లయిన్ కాలనీ ప్రెస్ భవన్‌లో ఆయన మాట్లాడారు. గుర్తింపు సంఘం ఎన్నికలు కార్మికులు కోరుకున్నవి కాదని, రెండు సంఘాల ఒత్తిడితో వచ్చాయని ఆరోపించారు. రెండు ఓట్ల విధానం సింగరేణిలో అమలు చేస్తే కార్మికులకు సరైన న్యాయం జరుగుతుందన్నారు. రాజ్యాంగబద్ధమైన ఎన్నికలకు తాము వ్యతిరేకం కాదని, ఎన్నికలు ఎప్పుడు వచ్చినా సిద్ధమేనని పేర్కొన్నారు. అనంతరం ఆర్జీ-2 ఏరియా నూతన కమిటీని ప్రకటించారు. డివిజన్ అధ్యక్షుడిగా కుంట ప్రవీణ్‌కుమార్, ఉపాధ్యక్షులుగా వెంకన్న, రామ్‌సాగర్, శ్రావణ్, రమేశ్, బ్రాంచి కార్యదర్శిగా సంతోష్‌ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు తెలిపారు. నాయకులు మొగిలి, వెంకన్న, భూమయ్య, సురేశ్, భూమయ్య పాల్గొన్నారు.

సంక్షిప్త వార్తలు

✦పరిశుభ్రతతోనే ఆరోగ్యంగా ఉంటాం

సుల్తానాబాద్‌రూరల్: పరిసరాల పరిశుభ్రతతోనే ఆరోగ్యంగా ఉంటామని ఎంపీపీ బాలాజీరావు అన్నారు. సుల్తానాబాద్ మండలం కొదురుపాకలో స్వచ్ఛతాహీ సేవా కార్యక్రమం శుక్రవారం నిర్వహించారు. సర్పంచ్ సాగర్‌రావు, ఎంపీడీవో శశికళ, ఎంపీవో ఫయాజ్ అలీ పాల్గొన్నారు.

✦కాల్వశ్రీరాంపూర్‌లో ప్రోటోకాల్ వివాదం

కాల్వశ్రీరాంపూర్: కాల్వశ్రీరాంపూర్ గ్రామ పంచాయతీ నూతన భవనం ప్రారంభోత్సవం వివాదాస్పదంగా మారింది. శుక్రవారం గ్రామ పంచాయతీ నూతన భవనం ప్రారంభోత్సవం ఆహ్వాన పత్రికలో గ్రామానికి చెందిన 8వ వార్డు సభ్యుడు తొట్ల రవి పేరు లేకపోవడంతో ఆందోళన చేశాడు. రవి మద్దతుదారులు సర్పంచు ఆడెపు శ్రీదేవితో వాగ్వాదానికి దిగారు. ఈ విషయమై సర్పంచ్ మాట్లాడుతూ రవి గతంలో వార్డు సభ్యత్వానికి రాజీనామా చేస్తూ అధికారులకు లేఖ రాశాడని, అందుకే తాము పొరబడినట్లు ఒప్పుకోవడంతో వివాదం సద్దు మణిగింది.

✦కార్యదర్శిపై చర్యలు తీసుకోవాలి

కాల్వశ్రీరాంపూర్: ప్రభుత్వ పాఠశాల పనివేళల్లో పాఠశాలలో బహిరంగ సమావేశం ఏర్పాటు చేసి, వంటలు చేసి భోజనాలు పెట్టి పాఠశాలకు ఆటంకం కలిగించిన పంచాయతీ కార్యదర్శిపై చర్యలు తీసుకోవాలని కోరుతూ శుక్రవారం ఎంపీడీవో కార్యాలయంలో కాంగ్రెస్ మండల అధ్యక్షుడు గాజనవేన సదయ్య ఫిర్యాదు చేశారు. ఎంపీడీవో కార్యాలయంలో సూపరింటెండెంట్ సురేశ్‌కు ఫిర్యాదు కాపీ అందించారు. పాఠశాలలో బీఆర్ఎస్ ప్రజా ప్రతినిధులకు సంబంధించిన ఫ్లెక్సీలు ఏర్పాటు చేశారని వారు ఫిర్యాదులో పేర్కొన్నారు.

✦తహసీల్దార్ ఆఫీస్‌లో నల్లత్రాచు హల్‌చల్

సుల్తానాబాద్: స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో శుక్రవారం నల్లత్రాచు హల్‌చల్ చేసింది. ఆర్ఐ, రికార్డుల గదిలోకి దూరిన పాము సిబ్బందికి కనిపించడంతో భయంతో బయటకు పరుగులు పెట్టారు. ఆ తర్వాత అప్రమత్తమై పాములు పట్టే వ్యక్తిని పిలిపించారు. అతడు వచ్చి ఆ పామును పట్టుకుని అటవీ ప్రాంతంలో వదిలేశాడు. దీంతో సిబ్బంది, ఉద్యోగులు ఊపిరి పీల్చుకున్నారు.

✦మిలాద్ ఉన్ నబీ వేడుకలు

కమాన్‌పూర్: మండల కేంద్రంలో శుక్రవారం మిలాద్ ఉన్ నబీ వేడుకలు నిర్వహించారు. ఇమామ్ సోహెబ్ ఆలం, ఇంతియాజ్, షౌకత్‌ఖాన్, లల్లూ, అఫ్రోజ్, అప్సర్, రఫీక్ పాల్గొన్నారు.

✦రక్తదానం చేయండి.. ప్రాణాలు కాపాడండి

పాలకుర్తి: బసంత్‌నగర్ పోలీసుల ఆధ్వర్యంలో శుక్రవారం రక్తదానంపై యూనివర్సల్ పాఠశాల విద్యార్థులు అవగాహన ర్యాలీ నిర్వహించారు. పెద్దపల్లి సబ్‌డివిజన్ పోలీసుల ఆధ్వర్యంలో ఈనెల 2న జిల్లా కేంద్రంలో మెగా రక్తదాన శిబిరం నిర్వహించనున్న నేపథ్యంలో స్థానికంగా అవగాహన కల్పించేందుకు ర్యాలీ చేపట్టారు.

✦ఈవీఎంలపై అవగాహన

ఎలిగేడు: మండలంలో శనివారం తహసీల్దార్ ఆధ్వర్యంలో రెవెన్యూ అధికారులు ఈవీఎం, వీవీప్యాట్‌ల ద్వారా ఓటు ఎలా వేయాలో వివరించారు. ఆర్ఐలు శైలజ, రజిత, సర్పంచులు, ఎంపీటీసీలు, పోలీసు సిబ్బంది, ప్రజలు పాల్గొన్నారు.

✦ఆరోగ్య మేళాకు స్పందన

మంథని: ఆయుష్మాన్ భవ కార్యక్రమంలో భాగంగా మంథని సామాజిక వైద్యశాలలో శుక్రవారం నిర్వహించిన ఆరోగ్య మేళాకు మంచి స్పందన లభించింది. 381 మంది రోగులకు వైద్య సేవలందించారు. ఆస్పత్రి సూపరింటెండెంట్ కంది శ్రీనివాస్‌రెడ్డి, వైద్యులు కపిల, ఫరీద్, మంజుల, అద్విష్‌రెడ్డి, గోపికృష్ణ, వివేక్‌కుమార్, కిరణ్‌కుమార్, సింధూర సేవలందించారు.

✦మండల పరిషత్‌లో స్వచ్ఛ సేవా

రామగుండం: అంతర్గాం మండల పరిషత్ కార్యాలయ ప్రాంగణంలో శుక్రవారం స్వచ్ఛ సేవా కార్యక్రమం నిర్వహించారు. జెడ్పీటీసీ ఆముల నారాయణ, ఎంపీపీ దుర్గం విజయ, వైస్ ఎంపీపీ మట్ట లక్ష్మి, ఎంపీడీవో యాదగిరి స్వచ్ఛ సేవా కార్యక్రమంలో భాగంగా పిచ్చిమొక్కలను తొలగించి పరిసరాలను శుభ్రం చేశారు.

✦గ్రామాల్లో స్వచ్ఛ శుక్రవారం

ఎలిగేడు: మండలంలో స్వచ్ఛ శుక్రవారం నిర్వహించారు. ఎంపీడీవో శ్రీనివాసమూర్తి, ఎంపీవో అనిల్‌రెడ్డి, సర్పంచులు, కార్యదర్శులు పాల్గొన్నారు.

✦కులవ్యవస్థ నిర్మూలనపై అవగాహన

యైటింక్లయిన్‌కాలనీ: కులవ్యవస్థ నిర్మూలనపై శుక్రవారం యైటింక్లయిన్‌కాలనీ ఐఎఫ్‌టీయూ కార్యాలయంలో సీపీఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ ఆధ్వర్యంలో అవగాహన సదస్సు నిర్వహించారు. జిల్లా నాయకులు వెంకన్న, అశోక్ మాట్లాడుతూ కులవ్యవస్థ నిర్మూలనకు అందరూ రావాలని కోరారు.

చేతివృత్తులకు తగిన ప్రోత్సాహం



వస్త్రాలను పరిశీలిస్తున్న ఎమ్మెల్యే చందర్

కోల్‌సిటీ: సీఎం కేసీఆర్ చేతివృత్తులకు ప్రోత్సాహం అందిస్తున్నారని రామగుండం ఎమ్మెల్యే కోరుకంటి చందర్ అన్నారు. గోదావరిఖని జీఎం కాలనీ ఆర్జీ1 కమ్యూనిటీ హాల్‌లో బుధవారం ఏర్పాటు చేసిన ఉషోదయ చేనేత హస్తకళా ప్రదర్శనను ఎమ్మెల్యే ప్రారంభించారు. హస్తకళా ప్రదర్శనలో వివిధ రాష్ట్రాల నుంచి వచ్చిన చేనేత కార్మికులు స్వయంగా తయారు చేసిన వస్త్రాలను పరిశీలించి వారిని అభినందించారు. చేనేత హస్తకళా ప్రదర్శనను సందర్శించి చేనేత కార్మికులను ప్రజలు ప్రోత్సహించాలని ఎమ్మెల్యే కోరారు. కార్యక్రమంలో నగర మేయర్ బంగి అనిల్‌కుమార్, డిప్యూటీ మేయర్ అభిషేక్‌రావు, నిర్వాహకులు జెల్ల సత్యనారాయణ, శనిగరపు కిషోర్ పాల్గొన్నారు.

కాంగ్రెస్‌కు ప్రజల్లో ఆదరణ పెరుగుతోంది



ప్రచారం చేస్తున్న విజయరమణారావు

ఎలిగేడు: బీఆర్ఎస్ అవినీతి అక్రమాలపై ప్రజలు విసుగుచెందారని, ప్రజల్లో కాంగ్రెస్‌కు రోజురోజుకూ ఆదరణ పెరుగుతోందని రాష్ట్రంలో, కేంద్రంలో పార్టీ అధికారంలోకి రావడం ఖాయమని టీపీసీసీ ఉపాధ్యక్షుడు, పెద్దపల్లి మాజీ ఎమ్మెల్యే చింతకుంట విజయరమణారావు అన్నారు. హాథ్ సే హాథ్ జోడో కార్యక్రమంలో భాగంగా శుక్రవారం మండలంలోని సుల్తాన్‌పూర్‌లో గడపగడపకూ కాంగ్రెస్ పార్టీ-పల్లెపల్లెకూ విజ్ఞన్న కార్యక్రమం నిర్వహించారు. పార్టీ మండల అధ్యక్షుడు సామ రాజేశ్వర్‌రెడ్డి, సర్పంచ్ అర్షనపల్లి వెంకటేశ్వర్‌రావు, నాయకులు కొండ తిరుపతిగౌడ్, తానిపర్తి వెంకటేశ్వర్‌రావు, కీర్తి శ్రీనివాస్, సంపత్‌రావు, రవీందర్‌రావు, పల్లె పవన్, శ్రీనివాస్ పాల్గొన్నారు.

ప్రత్యేక పూజలు

జూలపల్లి: మండలంలోని కాచాపూర్ గ్రామంలో నూతనంగా నిర్మిస్తున్న హరిహరపుత్ర శ్రీధర్మశాస్త్ర ఆలయంలో పత్యంగిరా అమ్మవారి హోమం, మహోత్సవంలో ప్రత్యేక పూజలు చేశారు. టీపీసీసీ ఉపాధ్యక్షుడు విజయరమణరావు పాల్గొని వేద పండితుల ఆశీర్వచనం పొందారు. కాంగ్రెస్ మండల మాజీ అధ్యక్షుడు గండు సంజీవ్, నాయకులు గాగిరెడ్డి దేవేందరరెడ్డి, హరికృష్ణ పాల్గొన్నారు.

ఓదెలలో గడపగడపకూ కాంగ్రెస్

ఓదెల: ఓదెలలో శుక్రవారం టీపీసీసీ ఉపాధ్యక్షుడు విజయరమణరావు గడపగడపకూ కాంగ్రెస్ ప్రచారం ప్రారంభించారు. కాంగ్రెస్ మండల అధ్యక్షుడు మూల ప్రేంసాగర్‌రెడ్డి, ఉపసర్పంచు నిమ్మ నాయక్, మాజీ సర్పంచు పుప్పాల శంకర్, మాజీ ఉపసర్పంచు తీర్థాల వీరన్న, నాయకులు బోడకుంట రాజన్న, గోపతి సదానందం, భాస్కర్‌రెడ్డి, క్యాతం వెంకన్న పాల్గొన్నారు.

కులవృత్తులను ప్రోత్సహించడంలో కీలకపాత్ర



చేపపిల్లలు పంపిణీ చేస్తున్న ప్రజాప్రతినిధులు

సుల్తానాబాద్: రాష్ట్ర ప్రభుత్వం కులవృత్తులను ప్రోత్సహించడంలో కీలకపాత్ర పోషిస్తోందని ఎంపీపీ బాలాజీరావు, మున్సిపల్ చైర్‌పర్సన్ ముత్యం సునీత అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని వ్యవసాయ మార్కెట్ కమిటీ ఆవరణలో చేప పిల్లల పంపిణీ కార్యక్రమం చేపట్టారు. పట్టణంలోని పలు చెరువులు, కుంటలకు చేపపిల్లలు పంపిణీ చేశారు. జిల్లా మత్స్యశాఖ అధికారి భాస్కర్, వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ బుర్ర శ్రీనివాస్‌గౌడ్, బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు పారుపల్లి గుణపతి యూత్ అధ్యక్షుడు వహీద్, మత్స్య పారిశ్రామిక సహకార సంఘం అధ్యక్షుడు శ్రీనివాస్, గరుగ విశ్వనాథం రమేశ్ ఉన్నారు.

చిన్న చేపపిల్లలు మాకొద్దు..

‘చిన్న సైజు చేప పిల్లలు మాకు వద్దు’ అని మత్స్య పారిశ్రామిక సహకార సంఘం జిల్లా డైరెక్టర్ వీరస్వామి అన్నారు. మండల కేంద్రంలో శుక్రవారం పంపిణీ చేసేందుకు రాగా గ్రామాలకు చెందిన పలువురు మత్స్య కార్మికులు చేప పిల్లలు చిన్నగా ఉన్నాయని తమకు వద్దని వెళ్లిపోయారు. రమేశ్, రామస్వామి, కొమురయ్య పాల్గొన్నారు. దీనిపై వివరణ కోరగా రాతపూర్వకంగా రాసి ఇస్తే ఉన్నతాధికారులకు నివేదిక పంపిస్తానని మత్స్యశాఖ జిల్లా అధికారి భాస్కర్ తెలిపారు. లెటర్ హెడ్ మీద ఎవరూ రాసివ్వడం లేదని ఆయన చెప్పారు.

పరిసరాలు శుభ్రంగా ఉంచుకోవాలి

సుల్తానాబాద్: ప్రతి ఒక్కరూ ఇంటి పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలని ఎంపీపీ బాలాజీరావు కోరారు. శుక్రవారం మండల పరిషత్ సమావేశ మందిరంలో సర్పంచ్‌లు, ఎంపీటీసీలు మండల అధికారులతో సమావేశం నిర్వహించారు. అక్టోబర్ 2న నిర్వహించే కార్యక్రమం విజయవంతం చేయాలన్నారు. ఎంపీడీవో శశికళ, ఎంపీవో ఫయాజ్ అలీ తదితరులు పాల్గొన్నారు.

క్రైం న్యూస్

✦బైక్ ట్రాక్టర్ ఢీ

పెద్దపల్లిరూరల్: పట్టణంలోని కూనారం రోడ్డులో శుక్రవారం రాత్రి ట్రాక్టర్, బైక్ ఎదురెదురుగా ఢీకొన్న ఘటనలో స్వామి అనే వ్యక్తికి గాయాలయ్యాయి. పెద్దపల్లి మండలం మారేడుగొండ పంచాయతీ పరిధిలోని దావన్నపల్లికి చెందిన స్వామి బైక్‌పై పెద్దపల్లికి వస్తుండగా ఎదురుగా వస్తున్న ట్రాక్టర్ ఢీకొంది. ఈ ప్రమాదంలో గాయపడ్డ స్వామిని స్థానికులు ప్రభుత్వాసుపత్రికి తరలించారు. ప్రాథమిక చికిత్స చేసిన అనంతరం మెరుగైన వైద్యం కోసం కరీంనగర్‌కు తరలించారు.

✦ఏపీఏ గనిలో కార్మికులకు గాయాలు

రామగిరి: ఆర్జీ-3 డివిజన్ పరిధిలోని ఏపీఏ గనిలో వరుసగా జరిగిన ప్రమాదాల్లో పలువురు కార్మికులు గాయపడ్డారు. గురువారం రాత్రి షిఫ్ట్‌లో పంపు ఆపరేటర్ శ్రీకాంత్ 89 లెవెల్ వద్ద విధులు నిర్వహిస్తుండగా కాలు జారి సంపులో పడటంతో గాయపడ్డాడు. శుక్రవారం ఉదయం షిఫ్ట్‌లో బదిలీ వర్కర్ సంతోష్ 60 లెవెల్ వద్ద విధుల్లో ఉండగా బెల్ట్‌కు సంబంధించిన పిన్నులు చేతికి గుచ్చుకోవడంతో గాయాలయ్యాయి. శ్రీకాంత్‌ను గోదావరిఖని ఏరియా ఆస్పత్రికి, సంతోష్‌ను స్థానిక డిస్పెన్సరీకి తరలించగా చికిత్స పొందుతున్నారు. పలువురు కార్మిక సంఘాల నాయకులు వారిని పరామర్శించారు.

✦రోడ్డు ప్రమాదంలో వ్యక్తికి తీవ్రగాయాలు

జ్యోతినగర్: ఎన్టీపీసీ రామగుండం మేడిపల్లి సెంటర్ రాజీవ్ రహదారిపై శుక్రవారం జరిగిన రోడ్డు ప్రమాదంలో ఒకరికి తీవ్ర గాయాలయ్యాయి. మంచిర్యాల జిల్లా ఇందారం గ్రామానికి చెందిన మెండె మొగిలి ఎన్టీపీసీ రామగుండం ఆటోనగర్‌లోని కుమార్తె ఇంట్లో నివాసం ఉంటున్నాడు. శుక్రవారం పనినిమిత్తం బయటకు వచ్చి రోడ్డు దాటుతుండగా వేగంగా వచ్చిన లారీ ఢీకొంది. తలకు, చేతికి, కాలుకు తీవ్రగాయాలు కావడంతో వెంటనే గోదావరిఖని ప్రభుత్వ ఆస్పత్రిలో చేర్పించారు. వైద్యుల సూచన మేరకు వరంగల్‌లోని ఎంజీఎంకు తీసుకెళ్లారు. స్థానికుడు రాజమౌళి ఫిర్యాదు మేరకు విచారణ చేస్తున్నట్లు ఎన్టీపీసీ ఎస్సై బి.జీవన్ తెలిపారు.

✦ఎల్లమ్మ, పోచమ్మ ఆలయాల్లో చోరీ

కమాన్‌పూర్: మండల కేంద్రంలోని పిల్లిపల్లె వద్దగల రేణుకా ఎల్లమ్మ, పోచమ్మ ఆలయాల్లో గురువారం రాత్రి చోరీ జరిగిందని గీత కార్మికులు శుక్రవారం తెలిపారు. గుర్తు తెలియని వ్యక్తులు రెండు ఆలయాల తాళాలు పగులగొట్టి సుమారు 10తులాల వెండితో పాటు రూ.3వేల నగదు చోరీ చేశారని స్థానిక పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేసినట్లు గీత కార్మికులు పేర్కొన్నారు.

✦బైండోవర్ ఉల్లగించిన వ్యక్తికి జరిమానా

రామగిరి: మండలంలోని నాగెపల్లికి చెందిన షేక్ ఖలీమ్ బైండోవర్ నిబంధనలు ఉల్లగించినందుకు తహసీల్దార్ రాంచందర్‌రావు రూ.20వేల జరిమానా విధించినట్లు ఎస్సై రవి ప్రసాద్ తెలిపారు. షేక్ ఖలీమ్ గతంలో సింగరేణి స్క్రాప్ దొంగతనానికి పాల్పడడంతో గతంలో తహసీల్దార్ ఎదుట సత్ప్రవర్తన కింద హాజరుపరిచారు. మళ్లీ ఈ నెల 19న దొంగతనానికి పాల్పడడంతో 20న కేసు నమోదు చేసి తహసీల్దార్ ఎదుట బైండోవర్ చేయగా రూ.20వేల జరిమానా విధించినట్లు ఎస్సై పేర్కొన్నారు.


✦అనుమానితులను చితకబాదిన స్థానికులు

ఫెర్టిలైజర్‌సిటీ: ఎన్టీపీసీ పోలీస్‌స్టేషన్ పరిధిలోని రామగుండం కార్పొరేషన్ 39వ డివిజన్ గౌతమినగర్‌లో గురువారం రాత్రి అనుమానాస్పదంగా తిరుగుతున్న ఇద్దరు వ్యక్తులను స్థానికులు చితకబాదారు. ఇటీవల చైన్స్ స్నాచింగ్‌లు పెరగడంతో అప్రమత్తమై, నిఘా పెట్టినట్లు పేర్కొన్నారు. పోలీసులకు సమాచారం ఇవ్వడంతో వారిని అదుపులోకి తీసుకొని, ఠాణాకు తరలించినట్లు తెలిపారు.

✦అదుపుతప్పి డ్రైనేజీ గోడను ఢీకొన్న కారు

సుల్తానాబాద్‌రూరల్: సుల్తానాబాద్ బస్టాండ్ సమీపంలో రాజీవ్ రహదారి పక్కనున్న డ్రైనేజీ గోడను ఓ కారు అదుపుతప్పి ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో కారులో ఉన్న వ్యక్తికి తీవ్ర గాయాలయ్యాయి. ఎస్సై విజేందర్ తెలిపిన వివరాల ప్రకారం.. కరీంనగర్ హౌజింగ్‌బోర్డు కాలనీకి చెందిన ధరణికోట శామంత్ పని నిమిత్తం కారులో పెద్దపల్లి వెళ్లాడు. శుక్రవారం పొద్దున తిరిగి కరీంనగర్ వెళ్తుండగా సుల్తానాబాద్ బస్టాండ్ సమీపంలో అదుపుతప్పి, డ్రైనేజీ గోడను వేగంగా ఢీకొట్టింది. ఈ ఘటనలో కారు నుజ్జునుజ్జవగా శామంత్ తీవ్రంగా గాయపడ్డాడు. క్షతగాత్రుడిని పోలీసులు ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. కేసు నమోదు చేసుకొని, దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ పేర్కొన్నారు.

మండల స్థాయి సామాజిక తనిఖీ ప్రజావేదిక



రికార్డులను తనిఖీ చేస్తున్న డీఆర్‌డీవో

పాలకుర్తి: మండల పరిషత్ కార్యాలయంలో శుక్రవారం ఉపాధిహామీ పథకం రెండో విడత సామాజిక తనిఖీ ప్రజావేదిక నిర్వహించారు. 20వ తేదీ నుంచి 28వ తేదీ వరకు మండల పరిధిలోని 20 గ్రామాల్లో ఉపాధిహామీ గ్రామసభలు నిర్వహించిన సామాజిక తనిఖీ బృందాలు తుది నివేదికను మండల స్థాయి ప్రజావేదిక సమావేశంలో తెలియపరిచారు. 13 గ్రామాల్లో మొత్తం రూ.38,036 దుర్వినియోగం అయినట్లు వెల్లడించారు. దుర్వినియోగమైన నిధులను రికవరీ చేయాలని జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి అధికారులను ఆదేశించారు. ఈజీఎస్ అధికారులు శరత్, గణేశ్, మండల పంచాయతీ అధికారి షబ్బీర్‌పాషా, ఏపీవో రమేశ్, కొమురయ్య, ఫీల్డ్ అసిస్టెంట్లు, సీనియర్ మేట్‌లు పాల్గొన్నారు.